## క్లుప్తంగా

### కాల్వ పనుల పరిశీలన

**కూసుమంచి:** మండలంలోని గంగబండతండా, రావిచెట్టుతండా గ్రామాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో ఎస్సారెస్పీ పెండింగ్ కాల్వల తవ్వక పనులు కొనసాగుతుండగా శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కాల్వ పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, అంజయ్య, రామారావు, పరుశురాం, నాగయ్య, జనార్దన్, భిక్షం నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు

**కూసుమంచి:** ఇరిగేషన్ ఉద్యోగుల యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం కూసుమంచిలో చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బజ్జూరి రమణారెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి ప్రతీ ఉద్యోగి సభ్యత్వం పొందాలన్నారు. ఈమేరకు ఉద్యోగుల సమస్యలతో పాటు ఇళ్ల స్థలాల సాధనపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఈశ్వరబహదూర్, పాలేరు డివిజన్ బాధ్యులు రవీందర్, అజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మెగా రక్తదానం



రక్త దాతలను సన్మానిస్తున్న దృశ్యం

**ఖమ్మం మామిళ్లగూడెం:** ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో విశ్వ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శుక్రవారం మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దుంపల రవికుమార్, డాక్టర్ గట్టినేని సురేష్, ఎస్‌బీఐ మేనేజర్ వీవీ సాగర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పాపగంటి శ్రీధర్, మన్నె సురేష్, పగిడిపల్లి హరీష్, మంద సతీష్, మోదుగు బాబు, కమల్, మురళి, పాపారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### యువత మత్తుకు బానిస కావొద్దు



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్

**ఖమ్మంక్రైం:** యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఖమ్మం వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్, టీజీఏఎన్‌బీ ఇన్‌స్పెక్టర్ రాము అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ఎదురయ్యే అనర్థాలపై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యాన శుక్రవారం ఖమ్మం వన్‌టౌన్ పోలీసులు నగరంలోని ఏఎస్‌ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మాదక ద్రవ్యాల మహమ్మారిని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు.

### 108 ఉద్యోగికి అవార్డు



అవార్డు అందుకుంటున్న జగదీష్

**రఘునాథపాలెం:** రఘునాథపాలెం 108 ఉద్యోగి తుమ్మ జగదీష్‌కు స్టార్ ఈఎంటీ అవార్డులభించింది. 108 ఈఎంటీ ఎమర్జెన్సీ గ్రీన్ హెల్త్ సర్వీస్ నుంచి జూన్‌లో జిల్లా అత్యుత్తమ ప్రతిభను కనబర్చి సేవలు అందించినందుకు గాను శుక్రవారం జిల్లా 108 ప్రధాన కార్యాలయంలో జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ బి.నాగేందర్, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ ఎ.దుర్గాప్రసాద్‌లు అవార్డును అందజేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని జగదీష్ తెలిపారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | మిస్టర్ బచ్చన్ |
| వినోద | ఆయ్ |
| సాయిరాం | తంగలాన్ |
| ఆదిత్య | కమిటీ కుర్రోళ్లు |
| శ్రీనివాస | డబుల్ ఇస్మార్ట్ |
| సీఎస్ సినీ గెలాక్సీ | డబుల్ ఇస్మార్ట్ |

- ఖమ్మంగాంధీచౌక్

# ఆయకట్టు సాక్షిగా..



తూము వద్ద చెత్తా చెదారంతో నిండిపోయిన కాల్వ

## అభివృద్ధికి నోచుకోని బుగ్గవాగు

- పేరుకుపోయిన పూడిక, ముళ్ల పొదలు
- మరమ్మతులపై దృష్టి సారించని అధికారులు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు



ముళ్లపొదలతో కాల్వ

**కామేపల్లి:** మండల రైతులకు కల్పతరువుగా ఉన్న బుగ్గవాగుపై పుల్లూరు ఆనకట్ట కుడి, ఎడమ కాలువలపై ఇరిగేషన్ అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. ఏటా వేల ఎకరాలకు సాగు నీరందిస్తూ అన్నదాతలకు ఆసరాగా ఉన్న ఈ కాల్వలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కాల్వలు పూటిక, ముళ్ల పొదలు, చెత్తా చెదారంతో నిండి పోయింది. ఏటా కాల్వల మరమ్మతులను సకాలంలో చేయకపోవడంతో బుగ్గవాగు నిండి పొంగిపొర్లుతున్నా.. అవి పంట పొలాలకు అందడం లేదు. తీరా వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ చివరి ఆయకట్టు రైతులకు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఆయకట్టు రైతులు అధికారులకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేరు. ఇకనైనా మరమ్మతులు నిపడతారో లేదోనని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

**మరమ్మతుల్లో నిర్లక్ష్యం..**

ఏటా ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కాల్వల మరమ్మతు పనులు సకాలంలో జరగడం లేదు. దీంతో ఏటా రైతులు ఇబ్బందులు పడడం పరిపాటిగా మారింది. వాగు నిండా నీరున్నా.. కాల్వలు సరిగా లేనికారణంగా గండ్లు పడి చివరి ఆయకట్టుకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు వరి సాగు చేసి కూడా నీరందక మధ్యలోనే వదిలేస్తున్నారు. పలుమార్లు కాల్వ లకు గండ్లు పడి నార్లు నీటిలో కొట్టుకుపోయిన సందర్భాలూ ఉన్నాయి.

**చర్యలు శూన్యం..**

వర్షాకాలం సీజన్ ప్రారంభమైనా కాల్వల్లో పూటిక తీత, ముళ్ల పొదలు తొలగింపు, మరమ్మతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారని పలువురు రైతులు విమర్శిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు అందించినా కానీ పనుల ప్రారంభంలో పురోగతి కనిపించకపోవడంతో వర్షాకాలంలో నీటి కష్టాలు తప్పేలా లేవని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అధికారులు వెంటనే స్పందించాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

> **2,100 ఎకరాలకు పైగా సాగునీరు..**
>
> ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు బుగ్గవాగు మీదుగా వెళ్తుంది. దీంతో పుల్లూరు రెవెన్యూ పరిధిలోని బుగ్గవాగుపై ఆనకట్ట నిర్మించారు. దీంతో కుడి కాల్వ ద్వారా పుల్లూరు, పొన్నేకల్, బర్లగూడెం, బండిపాడు గ్రామాలకు, ఎడమ కాల్వ ద్వారా నెమలిపురి, గోవింద్రాల, గోవింద్రాలబంజర గ్రామాల ఆయకట్టు రైతులకు సాగు నీరందించే కల్పతరువుగా మారింది. సుమారుగా కుడి, ఎడుమ కాల్వలు 10 కిలోమీటర్ల మేర కాల్వలు విస్తరించి ఉన్నాయి. వీటి ద్వారా అధికారుల లెక్క ప్రకారం.. ఆయా గ్రామాల్లో సుమారుగా 2వేల ఎకరాలకు పైగా ఆయకట్టుకు నీరందిస్తోంది. అనధికారికంగా మరో 500 ఎకరాలు సాగవుతున్నట్లు తెలుస్తోంది. ఏటా వ్యవసాయ సీజన్‌కు ముందే కాల్వలకు మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ప్రణాళికలను సీజన్‌కు ముందుగానే ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వానికి అందించి పనులు చేపట్టాల్సి ఉంటుంది.

### మరమ్మతులు చేపట్టాలి..



కాల్వల్లో పేరుకుపోయిన పూటిక, ముళ్ల పొదలు తొలగింపు, గండ్లు పడిన ప్రాంతాల్లో మరమ్మతులు వెంటనే చేపట్టాలి. లేకపోతే పంటలు సాగు చేయాలంటే నీరు అందుతుందో, లేదోనని ఆందోళనగా ఉంది. ఇప్పటికైనా మరమ్మతులు చేపడితే సాగుకు ఢోకా ఉండదు.

– గింజల వీరారెడ్డి, రైతు, పొన్నేకల్

### ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం..



కాల్వలు మరమ్మతులకు గురి కావడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.

– గింజల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**నేలకొండపల్లి:** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. మండలంలోని మోటాపురంలో ఇందిరా మహిళాశక్తి పథకం పీఎంఎఫ్‌ఎం ద్వారా రూ.1.80 లక్షలతో ఏర్పాటు చేసిన పిండి, కారం, అల్లం, వెల్లుల్లి పేస్ట్ యంత్రాన్ని శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు స్వశక్తితో సమాజంలో నిలబడేలా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం అశోక్‌రాణి, నిర్వాహకురాలు షేక్ రేష్మ, సీసీలు, గ్రామ దీపికలు, తదితరులు పాల్గొన్నారు.



యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ యర్రయ్య

### సృజనాత్మకతతో విప్లవాత్మక మార్పులు

**ఖమ్మంసహకారనగర్:** సమాజంలో విప్లవాత్మక మార్పులన్నీ సృజనాత్మకతతోనే సాధ్యమయ్యాయని ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 'ఇంటింటా ఇన్నోవేటర్'లో భాగంగా తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి శివకౌశిక్ రూపొందించిన ప్రాజెక్టు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ద్వారా ఎంపికైందని పేర్కొన్నారు. ఈమేరకు విద్యార్థికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రశంసాపత్రం అందజేశారని తెలిపారు. విద్యార్థిని చైర్మన్‌తో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ స్ఫూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, డాక్టర్ శివప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె.రవీంద్రబాబు అభినందించారు.

### మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మృతి

**రఘునాథపాలెం:** మండలంలోని రాంక్యాతండా మాజీసర్పంచ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్(67) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో శుక్రవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ఈమేరకు పలువురు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మానుకొండ రాధాకిషోర్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు, మలీదు వెంకటేశ్వర్లు గుత్తా రవి, మందడపు నర్సింహారావు, చిరుమామిళ్ల రవికిరణ్, పగడాల నాగరాజు, దొంతు సత్యనారాయణ, గుండ్ల ముత్తయ్య, గంగిరెడ్డి విజయ్‌రెడ్డి, తారాచంద్, సూర్య తదితరులు నివాళులర్పించగా.. అఫ్జల్ కుటుంబానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తరఫున రూ.10 వేలు అందించారు.

### విద్యార్థులకు నగదు పురస్కారాలు

**తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు ధరావత్ రాములు తన తండ్రి గోలియా జ్ఞాపకార్థం గురువారం నగదు పురస్కారాలతో పాటు షీల్డ్‌లు అందజేశారు. గతేడాది 'పది'లో ప్రథమ స్థానం సాధించిన బదావత్ భవ్యశ్రీకి రూ.6,116, ద్వితీయ స్థానంలో నిలిచిన మద్దినేని సాయిచరణ్యకు రూ.4,116లు అందజేశారు. ఈ సందర్భంగా రాములుని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించగా.. రాములు తల్లి జానకి, కుమారులు యశ్వంత్‌కృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### విస్తృతంగా సేవా కార్యక్రమాలు

**నేలకొండపల్లి:** శ్రీ భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయనున్నామని అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కోనాయిగూడెంకు చెందిన గుర్రాల చంద్రహాస్ కుటుంబానికి శుక్రవారం నిత్యావసర సరుకులు, నగదు అందజేశాక ఆయన మాట్లాడారు. సొసైటీ ప్రతినిధులు, స్థానికులు గెల్లా జగన్ మోహన్‌రావు, కనపర్తి కోటేశ్వరరావు, దేవరశెట్టి లక్ష్మణ్‌రావు, దండా రవీంద్రబాబు, పెంటమళ్ల పుల్లమ్మ, కర్ల బాలస్వామి, చింతమళ్ల యశోద, వెంకటరమణ, మంగతాయి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి

**తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడి ఆ స్థలంలోనే ఐటీఐ కాలేజ్ ఏర్పాటు చేయాలని, ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వరంగల్ రాష్ట్రీయ రహదారి సమీపాన ఉన్న ఆక్రమిత భూమిని పరిశీలించారు. 254 సర్వే నంబర్‌లోని 9.11 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, ఆ భూమిని మాజీ మండల ప్రజాప్రతినిధి ఆక్రమించుకున్నాడన్నారు. గతంలో తహసీల్దార్ రవికుమార్ ఈ భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేసినా ఆ బోర్డును తొలగించి కబ్జా చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విన్నవించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, మాస్‌లైన్, బీఆర్‌ఎస్, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్, బీఎంపీ నాయకులు కొమ్ము శ్రీను, తిమ్మిడి హన్మంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, గంటా కృష్ణ, పోలెపొంగు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల అశోక్, మట్టి ప్రసాద్, కొమ్ము పూలే, శంకర్, బాబు, నాగేశ్వరరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న నాయకులు

### జయప్రదం చేయండి

**ఖమ్మం మామిళ్లగూడెం:** ఈ నెల17న ఖమ్మం నిజాంపేట మసీదులో నిర్వహించే ఇస్లాం ధార్మిక సభను జయప్రదం చేయాలని ముస్లిం యువత కోరింది. శుక్రవారం దీనికి సంబంధించిన పోస్టర్లను మసీదులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా హుస్సేనీ, షేక్.గౌస్, హఫీజ్ షేక్ అబ్దుల్లా, షేక్.అహమ్మద్ అలీ, ముజమ్మిల్, ఎండీ అక్బర్, ఎండీ సాజిద్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఏసీపీకి అభినందనలు

**ఖమ్మంఅర్బన్:** నగర ఏసీపీ రమణమూర్తికి ఖమ్మం అర్బన్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు శుక్రవారం కలిసి అభినందలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం రమణమూర్తికి ఏసీబీ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఆయనను కలిశారు.

### దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మంవన్‌టౌన్:** మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యాన ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలు డ్యాన్సులు వేయండి అంటూ అవహేళనగా మాట్లాడిన కేటీఆర్‌కు మహిళలంటే ఏపాటి గౌరవం ఉందో అర్థం అవుతుందన్నారు. శ్రామిక మహిళలు ప్రయాణ సమయాన్ని వృథా చేయకుండా ఏదో ఒక పని చేసుకుంటే దాన్ని తప్పు పట్టడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థం చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎర్రం బాలగంగాధర తిలక్, ముజాహిద్దీన్, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, హారికారెడ్డి, సుజాత, భవాని, దామా స్వరూప, భూక్యా బాలాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహావిష్కరణకు ఆహ్వానం



కరపత్రాలు విడుదల చేస్తున్న మందకృష్ణ

**కూసుమంచి:** మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన శ్రీ ఆది జాంభవ మహారాజ్ విగ్రహావిష్కరణకు రావల్సిందిగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కృష్ణ మాదిగ నివాసంలో ఆయనను కలిసి ఆహ్వాన కరపత్రాలను విడుదల చేశారు. మాదిగ జాతికి మూల పురుషుడైన జాంభవ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని కృష్ణ మాదిగ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జిల్లా విజయ్‌కుమార్, సత్యం, నాగయ్య, మధు, చంటి, పరుశురాం, రాజీవ్ పాల్గొన్నారు.

# అష్టైశ్వర్యాల వరలక్ష్మి..



శ్రావణమాసం శుక్రవారం కావడంతో మహిళలు ఇంటింటా వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నే లేచి ఇంటిని శుభ్రం చేసి, తలంటు స్నానం చేసి సమీప దేవాలయాలకు వెళ్లి సామూహిక కుంకుమ పూజలు, వ్రతాలు ఆచరించారు. మరికొందరు ఇంట్లోనే అమ్మవారి చిత్రపటానికి పూజలు చేశారు. సకల శుభాలు, దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలతో ఐశ్వర్యం సిద్ధించాలని వేడుకున్నారు. భక్తుల రాకతో ఆలయాలు సందడిగా మారాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజ చేస్తున్న అర్చకులు



ఖమ్మంసహకారనగర్: రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో వరలక్ష్మి వ్రతం



ఖమ్మంఅర్బన్: వరలక్ష్మి వ్రతం ఆచరిస్తున్న భక్తులు



గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు



ఖమ్మంలోని పార్సీ బంధంలో..

### మంత్రి తుమ్మలకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**ఖమ్మంవన్‌టౌన్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీలు కలిసి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధు రమేష్‌రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ తదితరులున్నారు.

### అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లు పెట్టాలి



వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

**ఖమ్మం లీగల్:** అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టడంతో పాటు 2019 తర్వాత నమోదైన యువ న్యాయవాదులకు హెల్త్ కార్డులు, ఆరోగ్య బీమా పరిమితి పెంచాలని న్యాయవాది తాళ్లూరి దిలీప్ చౌదరి అన్నారు. ఈమేరకు శుక్రవారం సెక్రటేరియట్‌లో లా సెక్రటరీ రెండ్ల తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు న్యాయవాద సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. న్యాయవాదులకు ఆరోగ్య బీమా పరిమితి రూ. 2లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, స్టేట్ నోటరీల నోటిఫికేషన్ జారీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆస్పత్రుల సౌకర్యం కల్పించాలని, కొత్త నేర చట్టాల్లో సవరణలు చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గొల్లపూడి రామారావు, తోటకూర శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు.

### సబ్ రిజిస్ట్రార్‌కు సీపీఎం నాయకుల వినతి

**ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలో గ్రామకంటంలో సొంత ఇల్లు, విద్యుత్ మీటర్ కలిగిన వారికి రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు ఖమ్మంరూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణకు శుక్రవారం వినతిపత్రం అందించారు. వీరందరూ గ్రామ పంచాయతీలకు రెగ్యులర్‌గా ఇంటి పన్ను చెల్లిస్తున్నందున ఎలాంటి షరతులు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నండ్ర ప్రసాద్, వి.సుదర్శన్‌రెడ్డి, పి.మోహన్‌రావు, టి.పెదవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఖమ్మం మామిళ్లగూడెం:** భవిష్యత్‌లో వృద్ధులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ బలోపేతానికి విరాళాలు ఇవ్వాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, కార్యదర్శి గుదిమళ్ల సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్దన్, సీనియర్ సిటిజెన్, ప్రధాన కార్యదర్శి సాధినేని జనార్దన్‌రావు, కోశాధికారి కొత్తా సత్యనారాయణరెడ్డి, సభ్యులు గజేంద్రుల నాగేశ్వరావు, మూలగుండ్ల శ్రీహరి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుడికి ట్రై సైకిల్ బహూకరణ

**తిరుమలాయపాలెం:** మండలంలోని సుబ్లేడు జెడ్పీ హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు లావణ్య బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన పిట్టల పుల్లయ్య అనే దివ్యాంగుడు ఆమెకు కనిపించగా అతడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనాథగా జీవిస్తున్నానని చెప్పిన వెంటనే స్పందించి ఉపాధ్యాయురాలు కుటుంబ సభ్యులు, శ్రేష్ఠ, అభిషేక్, దెబ్బోరా, సునీత, ఓడి విరోనిక జాయ్యసిలు శుక్రవారం రూ.15వేలు విలువైన ట్రై సైకిల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పోలుపాంగు సంజీవయ్య, భూక్య వీరన్న, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ కె.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**తిరుమలాయపాలెం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 22న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పిండిప్రోలులో పోస్టర్లు ఆవిష్కరించారు. రుణమాఫీ అందరికీ రాలేదని, జీరో బిల్లులు కొందరికే స్తున్నాయని, ఇళ్లు లేవని, వ్యవసాయ కార్మికులకు పెన్షన్, భరోసా ఇవ్వడం లేదని ఆరోపించారు. పార్టీ జిల్లా నాయకులు తిమ్మిడి హన్మంతరావు మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు నాయకులు పులుగుజ్జు వెంకటస్వామి, ఎడ్లపల్లి నవీన్, విజయ్, భానోతు శంకర్, సరోజిని, పుల్ల య్య అప్పారావు, సత్యం పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థిని మృతికి సంతాపం

**ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంవైద్యవిభాగం/ఖమ్మంఅర్బన్:** కోల్‌కత్తా నగరంలో డ్యూటీలో ఉన్న వైద్యురాలిపై కొందరు దుండగులు అత్యాచారం చేసి హత్యకు పాల్పడడాన్ని నిరసిస్తూ శుక్రవారం నగరంలో ఏఐఎస్‌ఎఫ్, మమత మెడికల్ కాలేజ్, వైద్య విద్యార్థులు, వైద్యులు వేర్వేరుగా కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. అలాగే, ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల వైద్యులు ఆస్పత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించడంతో పాటు వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్నా.. ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని, వారికోసం ప్రత్యేక చట్టాలు రూపొందించాలని కోరారు. కొవ్వొత్తుల ప్రదర్శనలో జిల్లా నాయకులు రాకేష్, ప్రతాప్, రోహిత్, వెంకటేష్, సాయి, గోపి తదితరులు పాల్గొనగా.. నిరసన కార్యక్రమంలో తెలంగాణ టీచింగ్ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అధ్యక్షుడు బి. కిరణ్‌కుమార్, మమత ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, ట్రెజరర్ సదానందం, డాక్టర్ బాబు రత్నాకర్, రమేష్, తులసి, వైద్యులు, నర్సింగ్



ఖమ్మంమయూరిసెంటర్: కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు